# ఫిట్‌నెస్‌పై దృష్టి సారించాలి

సాక్షి బెంగళూరు: పురుషులతో సమానంగా మహిళలు కూడా శారీరక, మానసిక ఫిట్‌నెస్‌పై దృష్టి సారించాలని పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి అన్నారు. ఆదివారం నగరంలోని జేఎన్ టాటా ఆడిటోరియంలో 'వరల్డ్ కాంగ్రెస్ ఆన్ ఉమెన్ 2019' కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ఆరంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ కిరణ్‌బేడి మాట్లాడుతూ... తాను 23 ఏళ్లకే ఎస్పీ ఉద్యోగం సాధించినట్లు చెప్పారు. అప్పటి నుంచి శారీరకంగా, మానసికంగా ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టి పలు విజయాలు సాధించినట్లు తెలిపారు. ప్రతి



ఒక్కరు డీలా పడకుండా.. ధైర్యంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. తాను ఉద్యోగం చేస్తున్న రోజుల్లో పోలీస్ స్టేషన్‌లు తనిఖీ చేసి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేసినట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పాటు సమానంగా రాణించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాజమాత ప్రమోదా దేవి, కమిషనర్ వీపీ రావు, ఐపీఎస్ అధికారులు డాక్టర్ రశ్మికృష్ణన్, డాక్టర్ కల్పనా గోపాలన్, డాక్టర్ సౌమ్యమిశ్రా పాల్గొన్నారు.